# ఎన్.టి.ఆర్ జిల్లా  పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ

పత్రికా ప్రకటన                                                                                   తేది.31-07-2022

**<u>చెడు నడత కలిగిన వ్యక్తులపై ఉక్కుపాదం.</u>**

రెండు నెలల వ్యవధిలో 11 మంది నగర బహిష్కరణ.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న మాదిరి అరుణ్ కుమార్ మరియు వరుణ్ కుమార్ లను  నగర బహిష్కరణ చేసిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్.,

నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, అల్లర్లకు పాల్పడి, సమాజంలో అలజడి సృష్టిస్తున్న మాచవరం పోలీస్ స్టేషన్ కు చెందిన  మాదిరి అరుణ్ కుమార్ @ పెద్ద రాజా(26)  మరియు మాదిరి వరుణ్ కుమార్ @ చిన్న రాజా(23) అను వారిని ప్రజా శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్నందున నగరం నుండి బహిష్కరిస్తున్నట్లుగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.యస్.,గారు ది. 31.07.2022వ తేదీన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

మాదిరి అరుణ్ కుమార్ మరియు మాదిరి వరుణ్ కుమార్ లు వివిధ  నేరాలకు సంబంధించి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం కూడా తమ నేర ప్రవృత్తిని మార్చుకోకపోవడం వలన మరియు శాంతి భద్రతలకు విఘాతం కలుగ జేస్తున్నందున  వీరిని ఎన్.టి.ఆర్.జిల్లా  పోలీస్ కమీషనరేట్ పరిధి నుండి బహిష్కరించటమైనది.

నగరంలో కేవలం రెండునెలల కాలంలో యస్.ఎన్.పురం పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మల మనోజ్ @మను, నున్న పోలీస్ స్టేషన్ పరిధి లోని మటపర్తి దుర్గాప్రసాద్ @కోతల శివ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని  బెవర శ్రీను @పిల్ల శ్రీను, మాచవరం పోలీస్ స్టేషన్ పరిధి లోని మాచర్ల

బాలస్వామి @ పండు, పటమట పోలీస్ స్టేషన్ పరిధి లోని బానవతు శ్రీను నాయక్, తుమ్మల విగ్నేశ్వర రావు @ కుక్కలోడు @చిన్ని, అజిత్ సింగ్ నగర్ పరిధి లోని మల్లవరపు విజయ్ కుమార్ @ మసలం, కట్ల కాళి, కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సందక దుర్గారావు @బల్లిగుడ్డు @క్రైమ్ బాబి మరియు పైన తెలిపిన ఇద్దరితో కలుపుకొని మొత్తం 11 (పదకొండు మంది) చెడునడత కలిగిన వ్యక్తులను నగర బహిష్కరణ చేయడం జరిగింది.

నగరంలో ఉన్న చెడునడత కలిగిన వ్యక్తులపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగింది. వీరు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో చెడు నడత కలిగిన వ్యక్తులు ప్రజా జీవనానికి భంగం కలిగించటంగాని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న పక్షంలో వారిని ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా నేర ప్రవృత్తిని మార్చుకోకుండా నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేసి అటువంటి వారి సమాచారం సేకరించి నగర బహిష్కరణ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐపి.యస్.,గారు తెలియజేసారు.

★★★